544) నట్టనారాయణి/సామ

ప|| ఏల సాకిరి గోరేవు యింతలో నన్ను | అలరి సతులకు నీ కమరుగాక ||

చ|| నిగ్గులమాటా లాడ నీతోనే నేరుతునా | సిగ్గువడి యుండేటి చెలి నేను |
కగ్గి నీవలెనే నేను కల్లలాడ నేరుతునా | మొగ్గులేని యటువంటి ముద్దురాల నేను ||

చ|| నీవు నేరని చేతలు నే నేరుపగలనా | వావితో లోనుండే రాణివాసమనేరు |
వోపరిలో నీ సుద్దులు వూకొన నే గలనా | కోవిలకూత కుత్తిక కోమలిని నేను ||

చ|| జంకించి కౌగిట గూడే చలమరి దాననా | వంకలాడ నేరిచిన వనిత నేను |
అంకేల శ్రీవేంకటేశ అలమేలు మంగనేను | పొంకమై కలసితివి పొందనేర్తు నేను ||